మల్కాజిగిరిలో జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం


మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న యువకులు


రాంచంద్రయ్య కాలనీలో సబితాకిషోర్ ఆధ్వర్యంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రచారం


యాప్రాల్‌లో ప్రచారంలో శంభీపూర్ రాజు, నందికంటి శ్రీధర్


మల్కాజిగిరిలో మర్రి మమతారెడ్డి ప్రచారం


భూదేవినగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న అనిల్‌కిషోర్

మల్కాజిగిరి/అల్వాల్/గౌతంనగర్: బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో పాటు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు జోరుగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటికీ కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

మల్కాజిగిరిలో..

నేరెడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లో కార్పొరేటర్ మీనా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. మల్కాజిగిరి నుంచి ఆనంద్‌బాగ్ వరకు మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతారెడ్డి, చికెన్ షాప్స్ అసోషియేషన్ అధ్యక్షుడు గడ్డమీది రాజు ఆధ్వర్యంలో దుకాణాల వద్ద ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విజయ్, అజయ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో శ్రీధర్, సూరి, కాటం రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో..

అల్వాల్ డివిజన్ ఎంఈఎస్ కాలనీ, రంగధామనగర్ కాలనీలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. రవీందర్, సూర్యప్రకాష్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, శిరీష, వీణ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం డివిజన్ రాంచంద్రయ్య కాలనీలో కార్పొరేటర్ సబితా కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. భూదేవినగర్‌లో అనిల్ కిషోర్ ప్రచారం నిర్వహించారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, బ్యాంక్ కాలనీ, రాజా శ్రీనివాసనగర్, రాజానగర్ కాలనీలో కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్ ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు అందాలంటే బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలని, మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాముయాదవ్, కిట్టు, సతీష్, మల్లేష్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి


గౌతంనగర్‌లో ప్రచారం నిర్వహించిన కార్పొరేటర్ సునీతాయాదవ్

బీఆర్‌ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

బోడుప్పల్: ఎన్నడూ లేని విధంగా మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం, ఆశీర్వదించి మరోసారి గెలిపించాలని మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కోరారు. బోడుప్పల్ వీరారెడ్డినగర్ కాలనీలోని సీనియర్ సిటిజన్స్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో ఎంతో అభివృద్ధి చేసిందని, మూడోసారి ముచ్చటగా ప్రజలు తీర్పు ఇవ్వాలని కోరారు. ఐదేళ్లలో బోడుప్పల్ నగర పాలక సంస్థను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. తనను మరోసారి గెలిపిస్తే బోడుప్పల్‌నగర పాలక సంస్థను ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, సుమన్ నాయక్, నాయకులు పులకండ్ల జంగారెడ్డి, మోదుగు శేఖర్‌రెడ్డి, కొత్త చక్రపాణి గౌడ్, మీసాల కృష్ణ, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో ఉద్యమకారులను గుర్తించాలి



మల్కాజిగిరి: మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ ఉద్యమకారులను గుర్తించాలని ఉద్యమకారులు డిమాండ్ చేశారు. నాయకులు గంగాధర్ కృష్ణ, శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మలిదశ ఉద్యమకారులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశాలను పాటిస్తూ కనకారెడ్డి, హన్మంతరావుకు మల్కాజిగిరిలో టికెట్టు కేటాయిస్తే పనిచేసి గెలిపించుకున్నామన్నారు. ప్రస్తుతం పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని ప్రకటించారని ఆయనకు మద్దతుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా వారు గుర్తించడం లేదన్నారు. ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు నామినేషన్ పదవులు ఇవ్వాలన్నారు. ఖలీల్, కృష్ణగౌడ్, సిద్దిరాములు, కృష్ణమూర్తిగౌడ్, గణేష్, అశోక్, భాగ్యానంద్, ఉస్మాన్, సత్తయ్య, రాంలాల్, సైదులు, రాజు పాల్గొన్నారు.

ఉప్పల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా సుధాకర్



కుషాయిగూడ: ఆర్యవైశ్య సంఘం ఉప్పల్ మండల అధ్యక్షుడిగా మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన ఎర్రం సుధాకర్ గుప్తా నియమితులయ్యారు. శనివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మంచికంటి రాజవర్ధన్‌గుప్తా, బిక్కుమల్ల రమేష్‌గుప్తా, నేతి రాములు, నగేష్‌కుమార్, బచ్చు ప్రమోద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు.

బచ్‌పన్ అకాడమిక్ హైట్స్‌లో ఎడ్యుకేషనల్ టూర్



మేడిపల్లి: మేడిపల్లి బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు మొక్కలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పలు నర్సరీలను సందర్శించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సమస్త జీవకోటి మనుగడ కొనసాగించాలంటే మొక్కలను పెంచి రక్షించాలని పేర్కొన్నారు.

ఉప్పల్ ప్రజలను డబ్బుతో కొనలేరు

ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్


మల్లాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న రవీంద్రసాగర్


బీజేపీలో చేరుతున్న వారిని ఆహ్వానిస్తున్న ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

మల్లాపూర్: డబ్బులతో ఉప్పల్ ప్రజలను కొనలేరని, పోరాటలకు ఈ గడ్డ వేదికైందని చైతన్యవంతులైన ప్రజలు ఉన్నారనే విషయం బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలు మరువొద్దని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శనివారం మల్లాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు యువకులు విజయ్‌గౌడ్, వినోద్‌గౌడ్, బాబీగౌడ్, అజయ్, తరుణ్, విజయ్ బీజేపీలో చేరారు. వారికి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కమలం పువ్వుకు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలన్నారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రాంచందర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌తోనే అభివృద్ధి సాధ్యం

బీజేపీ అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తోనే ఉప్పల్ అభివృద్ధి చెందుతుందని ఉప్పల్ నియోజకవర్గం ఎంబీసీ చైర్మన్ సంగిశెట్టి రవీంద్ర సాగర్ అన్నారు. రవీంద్రసాగర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ దత్తాత్రేయ నగర్, గోకుల్‌నగర్, చాణిక్యపురి కాలనీ, ఎఫ్‌సీఐ గోదాం రోడ్‌లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రామయ్య, లింగం, సత్యనారయణ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవకులుగా ఉంటాం..

- ఉప్పల్ కార్పొరేటర్ రజితారెడ్డి
- హెచ్‌కాలనీలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం
- మద్దతు తెలిపిన సీపీఐ, టీడీపీ, జనసేన నేతలు


ఉప్పల్ ప్రచారంలో పాల్గొన్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: ఎన్నికల్లో చెయ్యి గుర్తుకు ఓటు మమ్మల్ని ఆశీర్వదించండి.. మీ సేవకులుగా పని చేస్తామంటూ ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా శనివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ కై లాసగిరిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో సీపీఐ, జనసేన, టీడీపీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ఈ సారి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతే మమ్మల్ని గెలిపిస్తుందన్న ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, ఉదయ్‌కిరణ్, ధర్మేంద్ర, సత్యప్రసాద్, దామోదర్‌రెడ్డి, యాదగిరి, సాంబ, అమర్, మల్లికార్జున్, గోపాల్‌గౌడ్, చిన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

ఉప్పల్: తనను ఆశీర్వదించి ఎన్నికల్లో గెలిపిస్తే ఉప్పల్‌ను అభివృద్ధి చేస్తానని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్‌లోని కుమ్మరిబస్తీ, హనుమాన్ టెంపుల్, భరత్‌నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేయాలన్నారు. మార్పు రావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వ రావాలన్నారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్సే అన్నారు. ఆరు గ్యారంటీలు, మ్యానిఫెస్టోలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ప్రచారంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీపీఐ, జనసేన, టీడీపీ నేతలతో కలిసి కార్పొరేటర్ రజితా పరమేశ్వర్‌రెడ్డి ప్రచారం


హెచ్‌బీకాలనీలో రజితా పరమేశ్వర్‌రెడ్డికి హారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు


ప్రచారంలో పాల్గొన్న మందముల రజితారెడ్డి

ఘనంగా ఫ్రెషర్స్ డే



అల్వాల్: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని హెలెన్ కెల్లర్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్, చైర్మర్ పఠాన్ ఉమర్‌ఖాన్ అన్నారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని బ్యాంక్ కాలనీ రామకృష్ణపురంలో ఉన్న హెలెన్ కెల్లర్ ఇనిస్టిట్యూట్‌లో డిగ్రీ కాలేజ్, బీకాం విద్యార్థులు కొత్తగా బీకాంలో అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఉమర్‌ఖాన్, ప్రమీల ఖాన్, డిగ్రీ ప్రిన్సిపల్ జే.అంజయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రంగ్ మంచ్



మల్లాపూర్: నాచారం డక్కన్ స్ప్రింగ్స్ స్కూల్లో శనివారం రంగ్‌మంచ్ కార్యక్రమం ఆకట్టుకుంది. ముఖ్య అతిథిగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ నవీన్‌కుమార్ హాజరయ్యారు. కోర్ హెడ్ ఆపరేషన్ కిషోర్ కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుమామీనన్, స్వర్ణ, మణికంఠ, రమ్య, జానకీ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ కప్ భారత్‌దే..

అల్వాల్: ప్రపంచ కప్‌లో భారత క్రికెట్ జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ అల్వాల్ త్రివేణి స్కూల్ విద్యార్థులు జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ శ్రీసుధ, సీఎస్‌ఓ సుబ్బారావు, సీఆర్‌ఓ వెంకట్రావు పాల్గొన్నారు.



అభివృద్ధిని చూసి.. బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి


బండారి లక్ష్మారెడ్డికి మంగళహారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు


జమ్మిగడ్డలో మనబస్తీ, మన బీఎల్ఆర్‌లో రావుల శ్రీధర్‌రెడ్డి

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్: కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ రుణం తీర్చుకోవాలని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ చర్చికాలనీ, శ్రీరమణపురం కాలనీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పెద్దఎత్తున యువత బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీల మాటలను ఎవరూ నమ్మవద్దన్నారు. బీఆర్‌ఎస్‌తోనే ఉప్పల్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున్న మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి, అరటికాయల భాస్కర్, ఆకుల మహేందర్, సంతోష్ రెడ్డి, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరేద్దాం..

మల్లాపూర్: ఉప్పల్ నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరేద్దామని, బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుద్దామని బీఆర్‌ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకులు సాయిజెనోఖర్ నాచారం పార్టీ కార్యాలయంలో బూత్ ఇన్‌చార్జి, క్లస్టర్ ఇన్‌చార్జిల సమావేశంలో పేర్కొన్నారు. జీహెచ్‌ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యులు, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెనోఖర్ పాల్గొన్నారు.

మన బస్తీ.. మన బీఎల్ఆర్..

కాప్రా: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మనబస్తీ.. మన బీఎల్ఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందాలనే తపనతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, కాసం మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, మురళి పంతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలకు ఇంగ్లిష్ క్లాసులు అవసరం

రాష్ట్రంలో దశలవారీగా ఇంగ్లిష్ మీడియం తీసుకొస్తామంటూ మేనిఫెస్టోలో పేర్కొన్న కాంగ్రెస్ పార్టీ నేతలను గాంధీ భవన్‌లో కూర్చోబెట్టి వాళ్లకు ఇంగ్లిష్ క్లాసులు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఉప్పల్ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్ రెడ్డి అన్నారు. సైనిక్‌పురిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలకు ప్రభుత్వ స్కూళ్లు, గురుకులాలకు వెళ్తే తెలుస్తుందన్నారు.

మైనార్టీల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రాధాన్యం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని శ్రీరమణపురంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, గడ్డం రవికుమార్ల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో శనివారం రామంతాపూర్ మైనారిటీ యువజన సంఘం నేత షరీఫుద్దీన్‌తో పాటు పెద్ద ఎత్తున మైనార్టీ మహిళలు, యువకులు, బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.


బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి


బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న మైనారిటీ యువకులు

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

బోడుప్పల్: 23వ డివిజన్‌కు చెందిన పలువురు బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్‌యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. 23వ డివిజన్ అధ్యక్షులు సుడి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేపల్లి మల్లేష్, యూత్ అధ్యక్షులు సుభాష్, మహిళా అధ్యక్షురాలు గీతా మల్లేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే రహీం, కాలనీవాసులు చంద్రశేఖర్, కృష్ణ, ఆంజనేయులు, మహేష్, రాజమల్లు తదితరులున్నారు.

ఐక్యంగా.. కాంగ్రెస్ గెలుపునకు కృషి చేద్దాం


కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో వజ్రేష్‌యాదవ్

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. బోడుప్పల్‌లో శనివారం నూతనంగా చేరిన కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ అసంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్ పట్ల అసంతృప్తిగా ఉండి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలతో పేద ప్రజల్లో వెలుగులు నింపవచ్చన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్, 23వ డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేశ్‌యాదవ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయురాలికి వీడ్కోలు



కాప్రా: కాప్రా జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన బాలమణికి శనివారం కాప్రా జెడ్పీ స్కూల్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. 2018 జూలై నుంచి 2023 సెప్టెంబర్ వరకు కాప్రా జెడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా ఆమె సేవలందించారు. బదిలీపై ఆమె యాదాద్రి జిల్లా వాసాలమర్రి జెడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా వెళ్తున్నారు. ఆమె స్థానంలో ప్రధానోపాధ్యాయుడు రాము బదిలీపై వచ్చారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.